


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 365 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ ఆదివారం ఆగస్టు 03 2025

## పాతాళంలో దాక్కున్నా వదలం

**: పాక్‌కు ప్రధాని మోదీ తీవ్ర హెచ్చరిక**

-పాతాళ లోకంలో దాక్కున్నా ఉగ్రవాదులను వదలం
-అవసరమైతే భారత్ కాళభైరవుడిలా మారుతుందని స్పష్టీకరణ
-‘ఆపరేషన్ సిందూర్’ విజయవంతమైందని వెల్లడి
-పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని వెల్లడి



2

## అన్నదాతల ఖాతాల్లో రూ.20,500 కోట్లు జమ

-పీఎం కిసాన్ పథకం 20వ విడత నిధులను విడుదల చేసిన ప్రధాని మోదీ
-దేశవ్యాప్తంగా 9.7 కోట్ల రైతుల ఖాతాల్లోకి రూ.20,500 కోట్లు జమ
-ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన కార్యక్రమంలో నిధుల విడుదల
-రైతులకు పెట్టుబడి సాయం అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం

దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు ప్రధాని నరేంద్ర మోదీ శుభవార్త అందించారు. ‘పీఎం కిసాన్ సమ్మాన్ నిధి’ పథకంలో భాగంగా 20వ విడత ఆర్థిక సాయాన్ని శనివారం విడుదల చేశారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని, వారణాసిలో జరిగిన ఓ కార్యక్రమంలో బటన్ నొక్కి నిధులను రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఈ విడతలో భాగంగా సుమారు 9.7 కోట్ల మంది అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 20,500 కోట్లు జమ అయ్యాయి. రైతులకు పంట పెట్టుబడి ఖర్చుల భారాన్ని తగ్గించే లక్ష్యంతో కేంద్ర



ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఏటా రూ. 6,000 చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ఈ మొత్తాన్ని మూడు సమాన వాయిదాల్లో, అంటే ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ. 2,000 చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. తాజా విడుదలతో అన్నదాతలకు వ్యవసాయ పనుల కోసం కీలకమైన పెట్టుబడి సాయం అందినట్లయింది. ఈ పథకం కింద 19వ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదల చేసింది. ఆ సమయంలో బీహార్‌లోని భాగల్పూర్‌లో జరిగిన కార్యక్రమంలో దాదాపు 9.8 కోట్ల మంది రైతులకు రూ. 22 వేల కోట్లకు పైగా సాయాన్ని అందించింది. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 19 విడతల్లో సుమారు 11 కోట్ల మంది రైతులకు రూ. 3.46 లక్షల కోట్లకు పైగా ఆర్థిక చేయూత లభించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

## జగన్‌కు కేజీకి, టన్నుకు తేడా తెలియదు

మామిడి కాయలు తొక్కించిన ఘనత జగన్‌కే దక్కుతుందని విమర్శ

రైతుల విషయంలో రాజకీయం చేయవద్దని హితవు

2



## రాబర్ట్ వాద్రాకు షాక్..

**భూ కుంభకోణం కేసులో ఢిల్లీ కోర్టు నోటీసులు**

-ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఎదురుదెబ్బ
-షికోహ్‌పూర్ భూ ఒప్పందాల కేసులో ఢిల్లీ కోర్టు నోటీసులు
-మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్ స్వీకరణ
-వాద్రాతో పాటు మరో 10 మందికి కూడా కోర్టు నుంచి పిలుపు
-ఆగస్టు 28న తదుపరి విచారణకు హాజరు కావాలని ఆదేశం

కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాకు షికోహ్‌పూర్ భూ ఒప్పందాల కేసుకు సంబంధించి ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు శనివారం విచారణకు స్వీకరించింది

ఈ మనీలాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రాతో పాటు మొత్తం 11 మందికి కోర్టు నోటీసులు పంపింది. తదుపరి విచారణను ఆగస్టు 28వ తేదీకి వాయిదా వేసింది.

2



## బీజేపీకి 150 సీట్లు దాటకుండా చూస్తాం

- రేవంత్ రెడ్డి

2



## అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి త్వరలో భూమిపూజ: బాలకృష్ణ

-ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేస్తారని వెల్లడి
-ఏర్పాట్లను పరిశీలించిన బాలకృష్ణ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు
-21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమిపూజ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు.

ఆసుపత్రి నిర్మాణ ప్రణాళికలను సీఆర్డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్ బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మిస్తున్నట్లు బాలకృష్ణ వెల్లడించారు. మూడు దశల్లో ఆసుపత్రి నిర్మాణం ఉంటుందని ఆయన తెలిపారు.

**జాతీయ అవార్డు రావడంపై సంతోషం**

మహిళా సాధికారత ఆధారంగా తీసిన



భగవంత్ కేసరి చిత్రానికి జాతీయ అవార్డు రావడంపై బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని తెలిపారు. హిందూపురం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. పరిశ్రమలు, అంతర్రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

## రష్యాలో ఆగని భూకంపాలు:

భారీ భూకంపం, సునామీ హెచ్చరికలతో వణుకుతున్న కమ్చత్కా

2




## వ్యవసాయానికి సాంకేతికతను జోడించి రైతులకు అండగా ఉంటాం

2

ఎన్నికల్లో ఇచ్చిన కీలక హామీని నెరవేర్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేసింది. సూపర్ సిక్స్ పథకాలలో అత్యంత ముఖ్యమైన ‘అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్’ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెం గ్రామంలో పచ్చని పొలాల మధ్య రైతన్నలతో కలిసి ఆయన ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి తొలి విడతగా రూ.7,000 చొప్పున నేరుగా జమ చేశారు.

ఈ పథకం కింద రైతులకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.5,000, కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ వాటాగా రూ.2,000 కలిపి మొత్తం రూ.7,000 రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ ఒక్క విడతలోనే రాష్ట్రంలోని రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి చేకూరుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,343 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు.



# రాబర్ట్ వాద్రాకు షాక్..

ఆ రోజున వాద్రా తన వాదనలను కోర్టు ముందు వినిపించాల్సి ఉంటుంది. గురుగ్రామ్‌లోని షికోహ్‌పూర్ గ్రామంలో 3.53 ఎకరాల భూమిని అక్రమ మార్గాల్లో కొనుగోలు చేశారనే ఆరోపణలపై రాబర్ట్ వాద్రా సహా పలువురిపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ లావాదేవీల ద్వారా వచ్చిన నేరపూరిత ఆదాయాన్ని వాద్రా నియంత్రణలో ఉన్న పలు కంపెనీల ద్వారా మళ్లించినట్లు దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా, వాద్రాకు చెందిన మెసర్స్ స్కై లైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతో పాటు ఇతర ఆస్తులను ఈడీ ఇప్పటికే అటాచ్ చేసింది. వాటి మొత్తం విలువ రూ. 37.64 కోట్లుగా పేర్కొంది. ఈ కేసుకు మూలం 2008లో గురుగ్రామ్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్. మెసర్స్ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి వాద్రా కంపెనీ తప్పుడు ధ్రువపత్రాలతో రూ. 7.5 కోట్లకు భూమిని కొనుగోలు చేసిందని పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత 2012లో, అదే భూమిని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్‌కు రూ. 58 కోట్లకు విక్రయించడం తీవ్ర వివాదానికి దారితీసింది. అప్పట్లో హర్యానాలో ల్యాండ్ కన్సాలిడేషన్ డైరెక్టర్ జనరల్‌గా ఉన్న అశోక్ ఖేమ్కా, రాష్ట్ర నిబంధనలను ఉల్లంఘించారని పేర్కొంటూ ఈ భూమి మ్యుటేషన్‌ను రద్దు చేశారు. ఆయన నిర్ణయం అప్పట్లో పెద్ద రాజకీయ దుమారాన్ని రేపింది. అప్పటి నుంచి ఈ భూ ఒప్పందంపై న్యాయపరమైన, పరిపాలనపరమైన దర్యాప్తు కొనసాగుతోంది. తాజా పరిణామంతో ఈ కేసు మళ్లీ వార్తల్లోకి ఎక్కింది.

## వ్యవసాయానికి సాంకేతికతను జోడించి రైతులకు అండగా ఉంటాం

ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించిన చంద్రబాబు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ఈ పథకాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. "రైతుల కళ్లలో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలన్నదే నా కోరిక. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుండటం చెప్పలేని సంతృప్తినిస్తోంది," అని ఆయన అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులోకి తెస్తామని, ఏ పంట వేస్తే లాభాలు వస్తాయో అధ్యయనం చేసి సూచనలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

రైతులకు ఇతర పథకాల ద్వారా కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీలను పెంచామని, ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ. 1.50కే అందిస్తున్నామని గుర్తుచేశారు. మహిళల కోసం ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, దీపం పథకం కింద ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. పథకం అమలులో రైతులకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి కోసం ప్రత్యేక పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్ (155251) ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు

# రష్యాలో ఆగని భూకంపాలు:

రష్యాలోని కమ్చత్కా ద్వీపకల్పంలో భూకంపాల ప్రకంపనలు కొనసాగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం 8.7 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపం, సునామీ భయాలను రేకెత్తించిన విషయం మరవక ముందే, శనివారం నాడు అదే ప్రాంతంలో మరోసారి భూమి కంపించింది. ఈ వరుస ఘటనలతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

వివరాల్లోకి వెళితే, జూలై 30న కమ్చత్కా తీరంలో శక్తివంతమైన భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 8.7గా నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్జీఎస్) ధ్రువీకరించింది. తొలుత భూకంప తీవ్రతను 8.0గా అంచనా వేసినప్పటికీ, తాజా సమాచారం ఆధారంగా దానిని 8.7కు సవరించారు. పెట్రోపావ్లోవ్స్క్-కమ్చత్స్కీ నగరానికి ఆగ్నేయంగా 125 కిలోమీటర్ల దూరంలో, సముద్ర గర్భంలో 19.3 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు.

ఈ భారీ భూకంపం కారణంగా పసిఫిక్ మహాసముద్రంలోని పలు ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. రష్యా, జపాన్ తీర ప్రాంతాలను మూడు గంటల్లో సునామీ అలలు తాకే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. దీంతో అప్రమత్తమైన యంత్రాంగం తీర ప్రాంత ప్రజలను సురక్షితమైన, ఎత్తైన ప్రదేశాలకు తరలివెళ్లాలని సూచించింది. భూకంపం కారణంగా భవనాలు తీవ్రంగా కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఫర్నిచర్ దానంతట అదే కదులుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. పలుచోట్ల భవనాలకు, మౌలిక వసతులకు నష్టం వాటిల్లినట్లు స్థానిక నివేదికలు వెల్లడించాయి.

ఈ ఘటన జరిగిన కొద్ది రోజులకే, శనివారం (ఆగస్టు 2) జీఎంటీ కాలమానం ప్రకారం ఉదయం 11:06 గంటలకు అదే ప్రాంతంలో మరో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.4గా నమోదైనట్లు జర్మనీకి చెందిన జీఎఫ్జెడ్ జియోసైన్సెస్ రీసెర్చ్ సెంటర్ వెల్లడించింది. ఇది భూమికి 10 కిలోమీటర్ల లోతున సంభవించినట్లు పేర్కొంది. ప్రపంచంలో అత్యంత చురుకైన టెక్టోనిక్ జోన్లలో ఒకటైన 'పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్' ప్రాంతంలో కమ్చత్కా ఉండటమే ఈ వరుస భూకంపాలకు ప్రధాన కారణమని భూగర్భ శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అర్జీదారులను ఆరా తీసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



అక్షరవిజేత., ఏలూరు:-

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారులు సంతృప్తిపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆరా తీశారు. శనివారం సాయంత్రం కొంతమంది పిజిఆర్ఎస్ అర్జీదారులకు ఫోన్ చేసి, ముఖ్యంగా నాణ్యత, సంతృప్తికరమైన పరిష్కారం లభించిందా అని కలెక్టర్ స్వయంగా ఫిర్యాదుదారులు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికే మాత్రమే ప్రాధాన్యత పరిమితం కాకుండా సదరు సమస్య పరిష్కారం ద్వారా ప్రజల సంతృప్తి స్థాయి పెరిగి సుపరిపాలనకు నిజమైన అర్థం తీసుకువచ్చేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది. పరిష్కారమైన దరఖాస్తులకు సంబంధించి దరఖాస్తుదారులకు జిల్లా కలెక్టర్ స్వయంగా ఫోన్ చేసి వారి సమస్య పరిష్కారం, క్షేత్రస్థాయిలో అధికారులు తీసుకున్న చర్యలు, ప్రజల సంతృప్తి స్థాయిని ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు.

ఏలూరు గొల్లాయిగూడెంనకు చెందిన సిహెచ్. లక్ష్మి తన రైస్ కార్డు మాపింగ్ సక్రమంగా జరగలేదని పిజిఆర్ఎస్ లో దరఖాస్తు చేయగా వెంటనే పరిష్కరించారు. సమస్య పరిష్కారంపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి లక్ష్మి కి ఫోన్ చేసి పరిష్కారంపై సంతృప్తి ని అడిగి తెలుసుకున్నారు. చాలా కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న సమస్య, మీ వద్దకు వచ్చి తెలియజేయగానే పరిష్కారం అయ్యిందని సంతోషంతో కలెక్టర్ కు లక్ష్మి కృతజ్ఞతలు తెలియజేసారు. ముసునూరుకు చెందిన కె. రాంబాబు తన గ్రామంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రైతులకు అందుబాటులో ఉండడంలేదని ఫిర్యాదు చేయగా, వ్యవసాయాధికారుల ఆదేశాలతో రైతులకు అందుబాటులో ఉంటున్నారని, తన సమస్య పరిష్కారంపై రాంబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. నూజివీడు కు చెందిన పి . వెంకట్రావు తన గేదె గత వరదలలో కొట్టుకుపోయిందని, పరిహారం అందించాల్సిందిగా దరఖాస్తు చేశారు. అధికారులు దరఖాస్తును పరిశీలించి ఈనెల 4వ తేదీన నూజివీడు సబ్ కలెక్టర్ చేతుల మీదుగా పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడంపై దరఖాస్తుదారు తన సంతృప్తిని వెలిబుచ్చారు. జంగారెడ్డిగూడెం రాజులకాలనీకి చెందిన రత్నకుమారి, ఆగిరిపల్లికి చెందిన బి. కోటేశ్వరరావు తల్లికి వందనం దరఖాస్తు అధిక విద్యుత్ వినియోగం కారణంగా తిరస్కరించారని తమ దరఖాస్తులో తెలిపారు. వీటికి సంబంధించి విద్యుత్ సంస్థ వారు పరిష్కారానికి చర్యలు తీసుకున్నారని, మరి కొద్ది రోజులలో ఈ సమస్య పరిష్కారం కాగలదని అధికారులు తమకు తెలియజేసారని వారు కలెక్టర్ కు తెలియజేసారు. పి . రాంబాబు సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయగా, తదుపరి సదరం స్లాట్ లు విడదల చేసే సమయంలో రాంబాబు దరఖాస్తును పరిగణనలోనికి తీసుకుంటామని అధికారులు తెలియజేసారని రాంబాబు తెలియజేసారు.

ఉన్నతాధికారుల పర్యవేక్షణ కారణంగా ప్రభుత్వ యంత్రంగంలో క్షేత్రస్థాయిలో సమస్యలపై స్పష్టమైన అవగాహన కలగడంతో పాటు, క్షేత్రస్థాయిలో పరీక్షించి నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు మేలు చేసే విధంగా పరిష్కారానికి జవాబుదారీతనంతో చర్యలు తీసుకునేందుకు వీలుంటుంది. దీనివల్ల ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తున్న సుపరిపాలన కు మరింత చేయూతను ఇవ్వడంతోపాటు రాష్ట్ర స్థాయిలో ఏలూరు జిల్లా ప్రతిష్ట మరింత ఇనుమడిస్తుంది.

# కావలిలో రైతులకు అండగా వుంటా...

కావలి,

కావలి నియోజకవర్గంలో ప్రతి రైతుకు అండగా ఉంటానని ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కావలి పట్టణంలో కలయిక కల్యాణమండపం లో అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కావలి నియోజకవర్గనికి రూ. 12,03,55,000/-కోట్ల రూపాయలు మంజురు కావడంతో మేఘ చెక్కును ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అర్హులైన ప్రతి రైతు అకౌంట్ లోకి డబ్బులు జమ చేయడం జరుగుతుంది అన్నారు. కావలి చరిత్ర లో ఎన్నడు లేని విధంగా రైతులకు రెండో కారు పంటకునీరుఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పకృతి పులకించిపోయి సకాలంలో వర్షలు కురుస్తున్నాయి అన్నారు. జిల్లా లో సోమశిల, కండలేరు డ్యామ్ లు రావడానికి కారణం టీడీపీ ప్రభుత్వం, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అన్నారు. ఈరోజు కావలి నియోజకవర్గం లో అన్న చెరువుల్లో పుష్కలంగా నీరు ఉన్నాయన్నారు.



# పాతాళంలో దాక్కున్నా వదలం:

భారత్‌పై దాడి చేసే ఉగ్రవాదులు పాతాళ లోకంలో దాక్కున్నా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉగ్రవాదాన్ని, అన్యాయాన్ని అణచివేసేందుకు అవసరమైతే భారత్ 'కాళభైరవుడి' రూపం దాలుస్తుందని స్పష్టం చేశారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ప్రపంచం భారతదేశ రుద్ర రూపాన్ని చూసిందని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో ఏర్పాటు చేసిన భారీ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని గుర్తుచేసుకుంటూ, ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని తెలిపారు. మహాదేవుని ఆశీస్సులతో 'ఆపరేషన్ సిందూర్' విజయం సాధించిందని, ఈ విజయాన్ని కాశీ విశ్వనాథుని పాదాల చెంత సమర్పిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా విపక్షాలపై ప్రధాని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని దేశంలోని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేయడం చూసి కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి. మన సైనికుల విజయాన్ని వారు ఓర్వలేకపోతున్నారు" అని ఆరోపించారు. ఉగ్రవాదులను ఏరివేయడానికి ఫలానా రోజు ఎందుకు ఎంచుకున్నారని ప్రశ్నించడం మన సైన్యాన్ని, అమరవీరులను అవమానించడమేనని మోదీ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో 'మేడ్ ఇన్ ఇండియా' ఆయుధాల శక్తిని ప్రపంచం చూసిందని మోదీ అన్నారు. ముఖ్యంగా బ్రహ్మోస్ క్షిపణుల కారణంగా పాకిస్థాన్ నిద్రలేని రాత్రులు గడుపుతోందని తెలిపారు. త్వరలో ఈ క్షిపణులను ఉత్తరప్రదేశ్‌లోనే తయారు చేయనున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో పాకిస్థాన్ మరోసారి దుస్సాహసానికి పాల్పడితే, యూపీలో తయారైన క్షిపణులే ఉగ్ర స్థావరాలకు సమాధానం చెబుతాయని హెచ్చరించారు. ఇది కొత్త భారత్ అని, మహాదేవుణ్ణి పూజించే ఈ దేశం, అవసరమైనప్పుడు కాళభైరవుడిగా మారడానికి వెనుకాడదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

## జగన్‌కు కేజీకి,టన్నుకు తేడా తెలియదు

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత తీవ్రంగా విమర్శలు గుప్పించారు. పొగాకు రైతుల వద్దకు వెళ్ళిన జగన్మోహన్ రెడ్డి కేజీకి, టన్నుకు తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆమె దుయ్యబట్టారు. మామిడి రైతుల వద్దకు వెళ్లి మామిడి కాయలు తొక్కించిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు.

శనివారం గజపతి నగరం వ్యవసాయ మార్కెట్ యార్డులో 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' తొలి విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల విషయంలో రాజకీయం చేయరాదని హితవు పలికారు. రాజకీయం చేసేందుకు వైసీపీ నాయకులు వ్యవసాయాన్ని అడ్డుపెట్టుకుంటున్నారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం రైతు కుటుంబాలకు మేలు చేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ఉద్దేశపూర్వకంగా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యవసాయం అంటే ఎంతో ఇష్టమని, రీసర్వేలో రైతుల ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులు సాంకేతికతను వినియోగించుకోవాలని, ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.

## బిజేపీకి 150 సీట్లు దాటకుండా చూస్తాం

75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ సూచించారని, అయితే మోదీ మాత్రం అందుకు సిద్ధంగా లేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. మోదీని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజపేయి, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారని ఆయన అన్నారు. కానీ అది వారి వల్ల కాలేదని, రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతారని ఆయన తెలిపారు.

ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడుతూ, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 150 సీట్లు దాటకుండా చూస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, జేడీఎస్, బీజేడీ, ఆర్జేడీ వంటి ఇతర పార్టీలన్నీ స్వాతంత్ర్యం తర్వాత పుట్టుకొచ్చాయని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ గెలిచినా, ఓడినా ప్రజల్లోనే ఉంటుందని, కానీ ఇతర పార్టీలు గెలిస్తే కుర్చీలో, ఓడిపోతే ఇంట్లో ఉంటాయని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దేశానికి ఏం చేసిందని కొందరు విమర్శిస్తున్నారని, కానీ 140 ఏళ్ల క్రితమే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం మొదలుపెట్టిందని ఆయన అన్నారు. భారత్ నుంచి ఉగ్రవాదులను తరిమికొట్టేందుకు ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.

ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని ఆయన అన్నారు. యూపీఏ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవిని త్యాగం చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాహుల్ గాంధీ తలుచుకుంటే 2009లోనే ప్రధానమంత్రి అయ్యేవారని ఆయన అన్నారు. బీజేపీ, సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించాయని, కానీ ఆయన రాజీపడలేదని ఆయన వ్యాఖ్యానించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సిరిగిరిపురం అర్బన్ ఫారెస్ట్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో సిరిగిరిపురం గ్రామానికి చెందిన తడకల బాలకృష్ణ అనే వ్యక్తి మృతి చెందాడు. సిరిగిరిపురం గ్రామానికి చెందిన బాలకృష్ణ తన ఫ్యాషన్ ప్లస్ బైక్ పై తుక్కుగూడ వెళ్లి తిరిగివస్తుండగా సిరిగిరిపురం అర్బన్ ఫారెస్ట్ సమీపంలో కుక్కను అడ్డు రావడం తో తప్పించబోయి అదుపుతప్పి ప్రమాదానికి గురై తలకి తీవ్ర గాయం కావడం వలన మృతి చెందినాడు.

# చేసిన మంచి ప్రజలకు చెప్పండి.. వారి మనసులు గెలవండి : ప్రత్తిపాటి





**- 2014-19లో ఏప్రభుత్వం చేయనంత అభివృద్ధిచేసి కూడా ఓడిపోవడమేంటి : ప్రత్తిపాటి**

**- ప్రజలకు మంచి చేస్తూ, ఓట్లు రాబట్టలేకపోవడం మన వైఫల్యం కాదా? : ప్రత్తిపాటి**

**- గ్రామ, మండల నాయకులు ఐక్యంగా వీడి పార్టీ గెలుపుకోసం పనిచేయాలి : ప్రత్తిపాటి.**

**- చంద్రబాబు అనుభవం, పనితీరు వల్లే, జగన్ ఆర్థిక విధ్వంసానికి గురైన రాష్ట్రం ఏడాదిలోనే గాడిన పడింది : ప్రత్తిపాటి**







అక్షర విజేత సంక్రాంతి పాడు, గొరిజవోలు
గ్రామ, మండలస్థాయి నాయకత్వం పార్టీపట్ల నిబద్ధతతో పనిచేసి, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్నివర్గాలవారికి అందితే, ఏ ఎన్నికలో అయినా తెలుగుదేశం గెలుపు ఏకపక్షమేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. వైసీపీ సానుభూతిపరుల ఇళ్లకు వెళ్లి, అర్హులైన వారికి పథకాలు అందిస్తే, వారుకూడా ఆలోచన చేస్తారని, తమ భవిష్యత్, రాష్ట్రం గురించి ఆలోచించేవారిలో తప్పక మార్పువస్తుందని ఆయన తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి సంక్రాంతి పాడు, గొరిజవోలు గ్రామాల్లో పర్యటించారు. సంక్రాంతి పాడు పాఠశాలలో మొక్కలు నాటిన అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి, సామాజిక పింఛన్లు పంపిణీచేసి, ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు.

**ప్రజలకు మంచిచేయడమేకాదు.. ప్రచారం కూడా చేయాలి**

చేసిన ...చేయబోతున్న అభివృద్ధి, జరుగుతున్న మంచి గురించి ప్రజలకు చెప్పుకోలేకనే గత ఎన్నికలలో టీడీపీ ఓడిపోయిందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలకు మంచి చేయడంతో పాటు, వారి మనసులు గెలిచేలా ప్రచారం కూడా చేయాలని ప్రత్తిపాటి పార్టీ శ్రేణులకు సూచించారు. 2014-19లో రాష్ట్రవ్యాప్తంగా పథకాలు, అభివృద్ధి ఎవరూ చేయనంతగా చేసి కూడా, ప్రజల్ని మనవైపు తిప్పుకోవడంలో విఫలమయ్యామంటే, ఎక్కడ లోపముందో అందరూ ఆలోచించాలన్నారు. గ్రామనాయకులు అభిప్రాయబేధాలతో పార్టీకి పడే ఓట్లను పోగొట్టవద్దని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు అనుభవం, ఆయన పనితీరు వల్లే రాష్ట్రం ఏడాదిలోనే గాడిన పడిందన్నారు. జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం సరిచేయడం చంద్రబాబుకు తప్ప, మరెవరికీ సాధ్యం కాదన్నారు.

**నిన్న ఒక్కరోజు రూ.10కోట్లకు పైగా పింఛన్లు అందించాం.. నేడు రూ.15కోట్లకుపైగా అన్నదాతా సుఖీభవ సాయం అందిస్తున్నాం**

సంక్రాంతిపాడులో 800 ఇళ్లుంటే, 577 ఇళ్లలోని వారికి పింఛన్లు వస్తున్నాయని, ప్రతినెలా రూ. 23.60లక్షలు అందుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలో 64లక్షల మందికి పింఛన్లు అందుతున్నాయన్నారు. 1వ తేదీన ఒక్కరోజే నియోజకవర్గంలో రూ. 10కోట్లకు పైగా పింఛన్ల పంపిణీ జరిగిందన్న ప్రత్తిపాటి, నేడు అన్నదాతా సుఖీభవ కింద 22వేలకు పైగా రైతాంగానికి రూ. 15కోట్లకు పైగా ఆర్థికసాయం అందనుందన్నారు. తల్లికి వందనం సాయం దాదాపు రూ. 30కోట్లవరకు అందిందన్నారు. ఉచిత గ్యాస్, ఉఛిత బస్సు ప్రయాణం, నిరుద్యోగభృతి, రేషన్ పంపిణీ, ఉచిత ఇంటిస్థలాలు, ఇళ్ల నిర్మాణం, కొన్నివర్గాలకు ఉచిత విద్యుత్, రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, యంత్రపరికరాలు అందించడం వంటి మరెన్నో పథకాలతో చంద్రబాబుప్రభుత్వం సంక్షేమం అమల్లో దేశానికే దిక్సూచిగా నిలిచిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, అరె వెంకటేశ్వర్లు, మురుకోట్ల సాంబశివరావు, మామిల్లపల్లి పోతురాజు, పోపూరి మస్తానరావు, గుర్రం స్వాములు, వేముల నాగేశ్వరరావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు

## కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం....



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తేటగుంట పంచాయతీ టి వెంకటాపురం గ్రామంలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ యనమల దివ్య ఆదేశాల మేరకు రైతు భరోసా కేంద్రం నందు వ్యవసాయ శాఖ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ బావని అధ్వర్యంలో ప్రభుత్వం విడుదల చేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ రైతులకు నిధులు విడుదల చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగు నాడు వాణిజ్య ఐక్యత మండలి అధ్యక్షులు కలగా శ్రీను, తుని మండలం టిడిపి పార్టీ కోశాధికారి బంధం బుజ్జి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రైతులకు అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా ఈరోజు(శనివారం)మొదటి విడతగా 7000 రూపాయలు విడుదల చేశారన్నారు. రెండో విడత మరో 7000 మూడో విడత 6000 వేసి మొత్తం 20 వేల రూపాయలు రైతులు ఖాతాలకు జమ చేస్తారన్నారు. ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని రైతుల కష్టసుఖాలు తెలిసిన ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగు నాడు వాణిజ్య ఐక్యత మండలి ప్రధాన కార్యదర్శి పప్పు వీరబాబు, టిడిపి సీనియర్ నాయకులు పప్పు అప్పారావు, కొల్లి వెంకటేష్ మరియు రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు



రమాకాంతారావు ( రామయ్య ) పార్థివదేహాన్ని కి నివాళులర్పించిమాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణంలోని, 24వ వార్డ్ కి చెందిన ఇంటూరి రమాకాంతారావు ( రామయ్య ) మరణించడం జరిగింది, వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



## శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు రోడ్స్, డ్రైన్స్ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



అక్షర విజేత చిలకలూరిపేట
ఈరోజు చిలకలూరిపేట పట్టణంలోని 8వ వార్డు యాదవుల బజార్ నందు మాజీ మంత్రివర్యులు మన శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు రోడ్స్, డ్రైన్స్ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని. వార్డు కౌన్సిలర్ కొత్త కుమారి క్లస్టర్ ఇంచార్జి కొత్త కోటేశ్వరరావు, 8వ వార్డు ఇంచార్జ్ మల్లీ బాబు, గోపిదేశి గంగాధర్ రావు, వెంకటేష్ పాల్గొన్నారు

## వైష్ణవి హాస్పిటల్లో ఉచిత గుండె వైద్య శిబిరం

**శ్రీ వైష్ణవి హాస్పిటల్స్ అధినేత, ప్రముఖ కార్డియాలజిస్ట్,డాక్టర్ కె. శ్రీరాఘవ**




అక్షర విజేత,ప్యాపిలి:
డోన్ పట్టణంలోని నేషనల్ హైవే ఫ్లై ఓవర్ సమీపంలోని కంబలపాడు సర్కిల్లో గల శ్రీ వైష్ణవి హాస్పిటల్ లో ప్రతి నెల మొదటి సోమవారం నిర్వహిస్తున్న ఉచిత గుండె వైద్య శిబిరం లొ భాగంగా రేపు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ వైష్ణవి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కె. శ్రీరాఘవ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అనతి కాలంలోనే తమ శ్రీ వైష్ణవి హాస్పిటల్ డోన్ నియోజకవర్గ ప్రజల అభిమానం చురగొన్నదని, కావున ప్రతి నెల మొదటి సోమవారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు. ఈ ఉచిత వైద్య శిభిరం లొ దాదాపు 2 వేల రూపాయల విలువగల టుడిఏకో, ఈసీజీ, తదితర వైద్యపరీక్షలు ఉచితంగా చేస్తున్నామని కావున డోన్ నియోజకవర్గ ప్రజలు ఈ సదాఅవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని పేర్కొన్నారు. ఉచిత వైద్యశిబిరంలో వైద్య సేవలు పొందాలనుకునేవారు ఈ నెంబర్లకి 08516 - 295555,6309766163, 8919117236 ఫోన్ చేసి తమ పేరు,ఊరు నమోదు చేసుకోవాలని డాక్టర్ హితేష్, డాక్టర్ హుస్సేన్, రజోక్ యాదవ్ లు పత్రిక ముఖంగా తెలిపారు.

## రూపాయికే బిఎస్ఎన్ఎల్ సిమ్

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: స్వాతంత్ర దినోత్సవాన్ని పుష్కరించుకుని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగం లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) రూపాయికి ఉచితంగా సిమ్ %అబ% అందజేస్తుందని తాడేపల్లిగూడెం టెలికం డి ఈ కె వి ఏ పి సుబ్బారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సిమ్ తోపాటు అన్లిమిటెడ్ కాల్స్, రోజు 2జిబి డేటా 100 ఎస్ఎంఎస్లు 30 రోజుల కాల పరిమితిలో ఉపయోగించుకోవచ్చు అన్నారు. ఈ పథకం ఈనెల 31 వరకు అందుబాటులో ఉంటుందని వినియోగదారులు అవకాశాన్ని ఉపయోగిం చుకోవాలని ఆయన కోరారు. ఈ పథకం పోర్టుబి లిటీలకు కూడా వర్తిస్తుందన్నారు. ఈ సేవలు కొరకు వినియోగదారులు దగ్గర్లో ఉన్న బిఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్ ను సంప్రదించాలన్నారు.

## మాజీ మంత్రి శాసనసభ్యులుప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్

**మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చేతుల మీదుగాఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం**



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణంలోని 20వ వార్డు 5 వ సచివాలయం నందు మాజీ మంత్రి శాసనసభ్యులుప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో 20వ వార్డు ప్రెసిడెంట్ అరవపల్లి వెంకట అప్పారావు, సెక్రటరీ షేక్ సుభాని, 20వ వార్డు బూత్ కన్వీనర్ సయ్యద్ బాషా, క్లస్టర్ ఇంచార్జ్ కొత్త కోటేశ్వరరావు, యూనిట్ ఇన్చార్జి సయ్యద్ రఫీ, కేబి రోడ్డు మస్తాన్వలి, సయ్యద్ మస్తాన్వలి, 34 వార్డు కౌన్సిలర్ కోట నాయక్, 32వ వార్డు కౌన్సిలర్ బిట్రా రాజేంద్ర, 17వ వార్డ్ ఇంచార్జి భరత్ మరియు వార్డ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్రప్రగతికి అడ్డుపడుతూ... తప్పుడు మెయిల్స్ పెట్టేవారు ప్రజలకు అవసరమా? : ప్రత్తిపాటి





- రైతుల్ని ఏడిపించినందుకే జగన్ కు ప్రతిపక్షహోదా దక్కలేదు.
- దుర్మార్గపు ఆలోచనలున్న నాయకుడు జగన్... ఆయనతో రాష్ట్రానికి, ప్రజలకు ఎప్పటికైనా ప్రమాదమే.
- చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతుంటే, ఇప్పటికీ తప్పుడు ప్రచారం చేసే జగన్ ను ఏంచేయాలో ప్రజలే చెప్పాలి.
- సూపర్-6 అమలుతో జగన్ తట్టాబుట్టా సర్దుకొని దేశం విడిచిపోతాడు.
- మనం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే సమాజం జగన్ చెప్పే చెడునే నమ్ముతుంది.



అక్షర విజేత ఎడ్లపాడు

నేడు నియోజకవర్గంలోని 21,614 మంది రైతులకు అన్నదాతాసుఖీభవ కింద రూ.15.13కోట్లు అందించామని, కౌలురైతులు సహా ప్రతి రైతుకు ప్రభుత్వ సాయం తప్పక అందుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. జగన్ రైతుభరోసా పేరుతో రైతుల్ని దగా చేశాడని, అరకొరగా కేవలం రూ.7,500లు మాత్రమే ఇచ్చాడని, మరోఏడాది రూ.6,500లతోనే సరిపెట్టాడన్నారు. కూటమిప్రభుత్వం ప్రతి రైతుకు ఏటా రూ.14వేలు ఇస్తుందని, కేంద్రసాయం రూ.6వేలు కలిపి మొత్తం రూ.20వేలు మూడువిడతల్లో అందిస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. యడ్లపాడు మండల కేంద్రంలో నేడు ప్రభుత్వం సగర్వంగా ప్రారంభించిన అన్నదాతా సుఖీభవ పథకంలో భాగంగా రైతులకు చెక్కులు అందించిన ప్రత్తిపాటి అనంతరం వారితో కలిసి కాడెద్లు, అరకలతో చేపట్టిన ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం రైతుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

**పెట్టుబడులు రాకుండా తప్పుడు మెయిల్స్ పెట్టేవారిని ఏంచేయాలో ప్రజలే ఆలోచించాలి**

చంద్రబాబు రేయింబవళ్లు రాష్ట్రం కోసం శ్రమిస్తుంటే, పెట్టుబడులు, కంపెనీలు రాకూడదనే దురుద్దేశంతో తప్పుడు మెయిల్స్ పెట్టేవారిని ఏంచేయాలో ప్రజలే ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. జగన్... వైసీపీ నేతలు తలకిందులుగా తపస్సు చేసినా.. తాననుకున్నది పూర్తిచేసేవరకు చంద్రబాబు విశ్రమించరని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. సూపర్-6 ఆఖరి పథకం అమలుతో జగన్ తట్టాబుట్టా సర్దుకొని దేశం విడిచి పోవడం ఖాయమన్నారు. మంచి ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే సమాజం కూడా జగన్ చెప్పే చెడునే నమ్ముతుందన్నారు. దుర్మార్గపు ఆలోచనలుచేసే జగన్ వంటి వ్యక్తి రాష్ట్రానికి, ప్రజలకు ఎప్పటికైనా ప్రమాదమేనని ప్రత్తిపాటి తెలిపారు.

**వైసీపీ నాయకులు ఎవరూ ప్రజలకు అండగా నిలవలేదు**

కౌలురైతులకు ప్రభుత్వం త్వరలోనే గుర్తింపు కార్డులు అందించి, వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందించేలా చేస్తుందన్నారు. ముక్కూ ముఖం తెలియనివారిని తీసుకొచ్చి, వైసీపీ నియోజకవర్గంలో పోటీచేయిస్తోందని, వారంతా అడ్రస్ లేకుండా పోయారుతప్ప, ఎప్పుడూ ప్రజలకు అండగా నిలవలేదన్నారు. చేసిన అభివృద్ధి చెప్పకుంటూ, నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకత్వాన్ని మాత్రమే టీడీపీ ఆదరించి ప్రోత్సహిస్తోందన్నారు. మన గురించి, మన ప్రాంతం గురించి తెలియనివారిని గెలిపిస్తే, వారు స్వార్థం చూసుకుంటారు గానీ, ప్రజల గురించి పట్టించుకోరని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. టీడీపీ ప్రభుత్వాల్లో రాష్ట్రానికి మంచిపేరు ఉండేదని, జగన్ పాలనలో రాష్ట్ర పరువు, ప్రతిష్ఠలు పూర్తిగా మంటగలిశాయన్నారు.

**జగన్ తప్పుడు విధానాల వల్లే రైతులకు భూసమస్యలు**

జగన్ తప్పుడు నిర్ణయాలు, అనాలోచిత చర్యల వల్లే రైతాంగం ఇప్పటికీ భూసర్వే సమస్యలతో అధికారుల చుట్టూ తిరుగుతోందన్నారు. రైతుల ఉసురు తగిలే జగన్ 11 స్థానాలకు పరిమితమయ్యాడన్న ప్రత్తిపాటి. వ్యవసాయం గురించి అవగాహన లేనివారు రైతులకు మేలుచేశామని చెప్పడం సిగ్గుచేటన్నారు. కూటమిప్రభుత్వం ఇచ్చే సామాజిక పింఛన్లు తీసుకునే ప్రతి ఒక్కరూ ఓటేస్తే, కూటమిపార్టీలు భారీ విజయం సాధిస్తాయన్నారు. చంద్రబాబు వంటి సమర్థుడు ఉంటేనే రాష్ట్రానికి, తమకు మేలుజరుగుతుందని వైసీపీసానుభూతిపరులు కూడా ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ నెలాఖరుతో సూపర్ -6 హామీలన్నీ చంద్రబాబు అమలుచేస్తాడని, మిగిలింది ఆడబిడ్డ నిధి ఒక్కటేనని అదికూడా త్వరలోనే అమలవుతుందన్నారు. చంద్రబాబు అందించే సంక్షేమపథకాలు చూడలేక, కడుపుమంటతో జగన్ రాష్ట్రం వదిలిపోవడం ఖాయమన్నారు. టీడీపీ నాయకత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పి, పార్టీపై, అధినాయకత్వంపై సదభిప్రాయం కలిగించాలన్నారు. నాయకుల్లో ఐక్యత లేకే గత ఎన్నికల్లో నియోజకవర్గంలో ఓడిపోయామన్న ప్రత్తిపాటి, ఇప్పటికైనా క్షేత్రస్థాయి నాయకత్వం ప్రభుత్వ పనితీరుపై మౌత్ పబ్లిసిటీ ఉధృతం చేయాలన్నారు. అన్నదాతా సుఖీభవ కార్యక్రమానంతరం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గ్రామంలోని బాలింతలకు ప్రత్తిపాటి పోషకాహార కిట్లు అందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్, సొసైటీ చైర్మన్లు మద్దినేని సుబ్బారావు, పోపూరి రాఘవయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, వీరారెడ్డి, అంబటి సోంబాబు, పోపూరి వెంకయ్య, పోపూరి రామయ్య గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రైతుల కష్టం తెలిసిన కూటమి ప్రభుత్వం.....

**నియోజవర్గంలో 27వేల617మంది రైతులకు పద్దెనిమిది కోట్ల 65 లక్షలు చెక్కును అవిష్కరించిన ప్రభుత్వ విప్ దివ్య.**

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం రైతు కష్టం తెలిసిన ప్రభుత్వం.. ఆరుగాలం శ్రమించే అన్నదాతకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ పెట్టుబడులకు ఏడాదికి 20 వేల ఆర్థిక వద్దనకు శు భారంభం పలికింది.అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకాన్ని తుని మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభించిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఈ పథకం కింద మూడు విడతల్లో మొత్తం 20 వేల రూపాయల ఆర్థిక ప్రయోజనం అందుకుంటారని చెప్పారు.తొలి విడతలో 7వేల రూపాయల చొప్పున తుని నియోజకవర్గానికి సంబంధించి 18 కోట్ల 65లక్షల చెక్కును ఆవిష్కరించిన యనమల దివ్య అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద నియోజకవర్గంలోని 27వేల617 మంది రైతులకు ఆర్థిక ప్రయోజనం పొందుతారన్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయం లాభసాటి చేయాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు రైతులు కూడ టెక్నాలజీని అందిపుచ్చుకుని ఆధునికతో వ్యవసాయ పద్ధతులను






అనుకరించాలని పిలుపు నిచ్చారు మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యనమల దివ్య తొలుత ప్రధాని నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ధాన్యాభిషేకం చేసారు.ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు చింతంనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, ఎంపీపీ బొప్పన రాము, మాజీ మున్సిపల్ చైర్మెన్లు ఇనుగంటి సత్యనారాయణ, కుసుమంచి శోభారాణి, ఛైర్ పర్సన్ నార్ల భువన సుందరి, వెలుగుల గోపాలకృష్ణ,బోనం చినబాబు, అద్దేపల్లి జానకీ బాలాజీ,కుర్రా వెంకట రమణ,తమరాన సత్యనారాయణ, తమరాన రామకృష్ణ వరలక్ష్మీ,జక్కాన రాము నాయుడు, పరవాడ తాతబాబు, నారాయణాచార్యులు,కుక్కడపు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టముపై కార్యాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం.....

**-ఉద్యానశాఖ హెచ్ ఓ విజయలక్ష్మి.**




అక్షర విజేత కోటనందూరు.కాకినాడ జిల్లా

ఉద్యాన కార్యాలయం నందు కార్యాలయ సిబ్బంది కి సమాచార హక్కు చట్టం పై శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమాచార హక్కు చట్టం అనేది ప్రజలకు, రైతులకు వజ్రాయుధం అని, దీనికి ఎవరు తక్కువ అంచనా వేయకుండా రైతులు మన డిపార్ట్మెంట్ అధికారులు వద్దకు సమాచార నిమిత్తము వచ్చినప్పుడు వారికి అడిగిన తగు సమాచారం ఏ విధంగా రికార్డు చేసుకోవాలి, ఏ విధంగా సమాచారం ఇవ్వాలి, దాని యొక్క కాల వ్యవధి సమాచారం అడిగిన వారికి ఎన్ని రోజుల లోపల సమాచారం ఇవ్వాలి వారిని ఏ విధంగా గౌరవించాలి అని కూలంకషంగా విపులీకరించారు. ఈ చట్టం ప్రకారం గా ఎటువంటి అధికారి ఐన నిర్లక్ష్యం గా ప్రవర్తిస్తే పర్యవసానం ఏ విధంగా ఉంటుంది అనే విషయాలను శిక్షణ లో జిల్లా ఉద్యాన అధికారి (పూర్తి అదనపు బాధ్యత) జి. విజయ లక్ష్మీ వివరించారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనే కొత్త పింఛన్ల మంజూరు

**-నామవరం పిఎసిఎస్ అధ్యక్షులు గెడ్డం కన్నబాబు**

**-గుంటపల్లిలో కొత్తగా మంజూరైన స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు**

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :

కొత్తగా స్పౌజ్ పింఛన్ల మంజూరు ఒక్క ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని నామవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) అధ్యక్షులు గెడ్డం కన్నబాబు అన్నారు. మండలంలోని గుంటపల్లి సచివాలయ పరిధిలో శనివారం ఆయన సర్పంచ్ గెడ్డం సుజాత కన్నబాబు సహా కూటమి పార్టీల శ్రేణులతో కలిసి కొత్తగా మంజూరైన స్పౌజ్ పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిఎసిఎస్ అధ్యక్షులు కన్నబాబు ఆ గ్రామంలో కొత్తగా మంజూరైన 16 మంది లబ్ధిదారుల గృహాలకు వెళ్లి వితంతు (స్పౌజ్ )పింఛన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముందుగా ఆయనసర్పంచ్ గెడ్డం సుజాతతో కలిసి కొత్తగా ఎంపికైన స్పౌజ్ పింఛన్ల లబ్ధిదారులు సోమిశెట్టి సత్యవతి, నరస సత్యవతి తదితరులకు అందజేశారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు కన్నబాబు మాట్లాడుతూ స్పౌజ్ పింఛన్ల మంజూరితో వితంతు మహిళ ముఖాలలో ఆనందం వెల్లివిరిస్తోందని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలు





సుఖ సంతోషాలతో ఉన్నట్లు పిఎసిఎస్ అధ్యక్షులు కన్నబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్లి దుర్గారావు,కూటమి నేతలు,బూత్ ఇన్చార్జ్ లు,గ్రామ పెద్దలుపంచాయతీ కార్యదర్శి చీకటి సునీత,వెల్ఫేర్ అసిస్టెంట్ గర్లంక కృపారావు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# 5న జర్నలిస్టుల డిమాండ్స్ డే

**అక్రిడేషన్లు పొడిగింపు వద్దు-కొత్త కార్డులు ఇవ్వాల్సిందే**

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: జర్నలిస్టులు డిమాండ్స్ డే ఐదో తేదీ మంగళవారం పాటించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) పిలుపునిచ్చింది. ఈ మేరకు పశ్చిమగోదావరి జిల్లాలోని జిల్లా కేంద్రం, రెవెన్యూ డివిజనల్ కేంద్రా లు, మండల కేంద్రాలలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులంతా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఐదో తేదీన జర్నలిస్టుల డిమాండ్స్ డే ను విజయవంతం చేయాలని ఐజేయూ జాతీయ కార్యదర్శి డి.సోమ సుందర్, ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ బెల్లంకొండ బుచ్చిబాబు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యడ్లపల్లి మురళీకృష్ణ, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.ఎస్. సాయిబాబా, గజపతి వరప్రసాద్, కోశాధికారి ముత్యాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి తులా భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రెసిడెంట్, సెక్రటరీలు జక్కంశెట్టి శ్రీనివాస్, పి.నాని లు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అనేకసార్లు పొడిగిస్తూ వచ్చిన అక్రిడిటేషన్లు ఇక పొడిగించవద్దని, తక్షణమే కొత్త కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని జర్నలిస్టులు వారి వారి ప్రాంతాలలో ప్రదర్శనలు, ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందజేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రిడిటేషన్ల పొడిగింపును అంగీకరించేది లేదని, కొత్త కార్డులు మంజూరు చేయవలసిందిగా యూనియన్ గట్టిగా డిమాండ్ చేస్తుంది అన్నారు. ప్రభుత్వం దృష్టికి మన సమస్య వెళ్లేలా జర్నలిస్టుల సంఘటిత శక్తిని నిరూపించవలసిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు

# రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తులలకు కూటమి నేతల ఘన సత్కారం

## -డొంకాడ అన్నదాత సుఖీభవ సభలో పాల్గొన్న కూటమి నేతలు

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబును అసెంబ్లీ నియోజకవర్గంలోని కూటమి పార్టీల నాయకులు పుష్పగుచ్చాలు అందజేసే శాలువాతో ఘనంగా సత్కరించారు.టిడిపి పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అధ్యక్షతన మండలంలోని డొంకాడ గ్రామంలో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ,ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం చెక్కు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న
రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబుకు మండలంలోని వేంపాడు పిఎసిఎస్ చైర్ పర్సన్ వెలగా శ్రీనివాసరావు, పియల్ పురం మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ సహా కూటమి పార్టీల నాయకులు ఆయనకు పుష్ప గుచ్చాలు అందజేసే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేంపాడు పిఎసిఎస్ చైర్పర్సన్ శ్రీనివాసరావు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబును సాదరంగా



స్వాగతించి ఆయనకు మొక్కను అందజేశారు. అన్నదాత సుఖీభవ రైతన్నల సభలో తనను అమితమైన ఆదరాభిమానాలతో స్వాగతించి నిండు మనసుతో సత్కరించిన కూటమి పార్టీల నాయకులకు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్, అనకాపల్లి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పాకలపాటి రవిరాజు, పాయకరావుపేట, నక్కపల్లి,ఎస్. రాయవరం, కోటవురట్ల మండలాల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,గింజాల



లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, పెట్ల లింగం నాయుడు, పిఎల్ పురం మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ,నక్కపల్లి,వేంపాడు, గొడిచర్ల పిఎసిఎస్ ల చైర్పర్సన్ లు కొప్పిశెట్టి బుజ్జి,వెలగా శ్రీనివాసరావు,దార్ల కృష్ణ,టిడిపి సీనియర్ నాయకులు గోసల చిన్న తాతారావు,నానేపల్లి రాఘవులు, పాయకరావుపేట పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాలు బాబు, మజ్జూరి నారాయణరావు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల కూటమి పార్టీ నాయకులు, మండల ప్రత్యేక అధికారిని జి. విజయ,ఎంపీడీవోడి.సీతారామరాజు, నాలుగు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో అన్నదానం

అక్షర విజేత చిలకలూరిపేట
జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని యన్నార్టి మార్గంలో వున్న సాయి ప్రశాంతి వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం జరిగింది. మాజీ ఏజీపి దాసరి చిట్టిబాబు తండ్రి సుబ్బారావు సంస్మరణ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లదుతూ సుబ్బారావు వ్యక్తిత్వం వివరించారు. ఈ కార్యక్రమంలో దాసరి చిట్టిబాబు తో పాటు గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, సభ్యులు వడ్లాన చంద్రం, రవి, కుల్లి రాజా, షేక్ బాజీ , అహరోను, బత్తుల విక్రమ్, బ్రహ్మయ్య, ఆశ్రమ నిర్వాహకురాలు అమీనా తదితరులున్నారు

# రైతు సంక్షేమమే కూటమి లక్ష్యం

## -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం వెంకట రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రంలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని కూడా ప్రభుత్వం నిలబెట్టుకుందని అన్నదాత సుఖీభవ పథకంలో ప్రతి రైతు ఖాతాలో తొలివెత్తగా 7000 రూపాయలు ప్రభుత్వం జమ చేసిందని ఆయన చెప్పారు. దీనిలో కేంద్ర వాటాగా 2000 రూపాయలు రాష్ట్ర వాటాగా 5000 రూపాయలు కలిపి రాష్ట్రంలోని 46 లక్షల 85 వేల 838 మంది రైతుల ఖాతాకు జమ చేయడం అయిందని చెప్పారు. ఏడాదికి 20 వేల రూపాయలు చొప్పున అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ సమ్మన్ కింద రైతులకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. నిధులు విడుదల చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తాడేపల్లిగూడెం నియోజకవర్గం రైతుల తరపున ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పేద రైతులను ఆదుకునేందుకు బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని చంద్రబాబు నాయుడు పరిపాలన చేస్తున్నారని అటువంటి వారిపై వైసీపీ గతం మరిచిపోయి విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ జన్మలోనే కాదు మరో జన్మ ఎత్తిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాలేరని ఆయన అన్నారు. ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో కోట్లాది రూపాయలు దోచుకుని దాచుకుని వైసీపీ నాయకులు రాష్ట్రాన్ని ఆర్థిక మాన్యంలోకి నెట్టి వేశారని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే దోచుకున్న ధనాన్ని ఏమి చేయాలో తెలియక వైసిపి నాయకులు మదన పడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గోపాల్, తాడేపల్లిగూడెం



ఆర్డిఓ ఖతీర్ కౌసర్ భానో, తాసిల్దార్ సునీల్ కుమార్, పెంటపాడు తాసిల్దార్ రాజేశ్వరి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తలపల్లి కాశి, పెంటపాడు మండలం అధ్యక్షులు పుల్ల బాబి, రాష్ట్ర టైలర్స్ సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, తాడేపల్లి గూడెం మండల టిడిపి అధ్యక్షుడు పరిమి రవికుమార్, పాలూరు వెంకటేశ్వరరావు, అడబాల నారాయణమూర్తి, చాపల రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్దాల లక్ష్మీప్రసన్న, కొవ్వూరి లక్ష్మణ్ రెడ్డి, కామిశెట్టి శ్రీనివాస్, కాజులూరు మల్లేశ్వరరావు, నీలపాల దినేష్, బేచిన సాయి గిరిధర్, రాంప్రసాద్ చౌదరి, పిడుగు రామ్మోహన్, సందక రమణ, దారపు రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రేషన్ షాపులు రైస్ మిల్లులలో ఆకస్మిక తనిఖీలు

## రెండు రోజులగా జరు గుతున్న తనిఖీలు

## నిందితులపై 6 ఏ కేసులు నమోదు చేసిన అధికారులు



అక్షర విజేత నరసరావుపేట, వినుకొండ, రొంపిచర్ల నరసరావుపేట జిల్లా లోని పలు రేషన్ షాపులు , వినుకొండ లోని రైస్ మిల్లులపై గత రెండు రోజులుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో జిల్లా పౌరసరఫరాలఅధికారి,తహశీల్దార్లు,డిప్యూటీ తహశీల్దార్లు,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు చెప్పారు. నిత్యావసర సరుకులలో వ్యత్యాసాలు ఉన్నందున రొంపిచర్ల మండలం లోని 29 వ షాపు, ఈపూరు మండలం 11 వ షాపు, బొల్లాపల్లిలోని రేమిడిచర్ల గ్రామ చౌక ధరల దుకాణము నెంబరు 38 లపై , వినుకొండ లోని సాయి బాలాజీ రైస్ మిల్లులో ఎటువంటి పత్రాలు లేకుండా నిల్వ ఉంచిన 45.50 క్వింటాళ్ళ పి.డి.యస్. బియ్యాన్ని సీజ్ చేసి సంబందితులపై 6ఏ కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# నూతన పింఛన్ల పంపిణి



అక్షర విజేత,ప్యాపిలి:
మండల పరిధిలోని చంద్రపల్లె గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్ , ప్యాపిలి మండల బిజెపి అధ్యక్షులు కేబి దామోదర్ నాయుడు చేతులమీదుగా నూతన పింఛన్లను అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ యాదవ్, కె.బి. దామోదర్ నాయుడు మాట్లాడుతూ సామాజిక పింఛన్ల విషయంలో ప్రభుత్వం ఎక్కడ రాజీ పడదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం చంద్రపల్లి గ్రామానికి మంజూరైన నాలుగు వితంతు ఫిక్షన్లను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలొ సందీప్, రామ్మోహన్, వెంకటరాముడు, సుధాకర్ గౌడ్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నున్నా నాగేశ్వరరావుపార్థివదేహాన్ని నివాళులర్పించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణంలోని, 24వ వార్డ్ కి చెందిన నున్నా నాగేశ్వరరావు మరణించడం జరిగింది, వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు





# నేడు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ లో దాదాపు 5 వేల కోట్ల విలువైన 29 జాతీయ రహదారుల ప్రారంభం - శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు నితిన్ గడ్కరీ

**ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కె. రామ్మోహన్ నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర సహాయ శాఖ మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీ సీ జనార్ధన్ రెడ్డిఈ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రసంగం**

**-నేడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ.. మా ఆహ్వానం మేరకు విజయవాడకు విచ్చేసి.. రాష్ట్రంలో 185 కి.మీ మేర రూ.2,381 కోట్ల విలువైన 27 ప్రాజెక్టులకు భూమిపూజ చేయడం సంతోషకరం..**

అక్షర విజేత మంగళగిరి:
87 కి.మీ మేర రూ.2,852 కోట్ల విలువైన రెండు ప్రాజెక్టుల ప్రారంభోత్సవంలో పాల్గొనడం రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, రాష్ట్ర ప్రభుత్వానికి కూడా గర్వకారణం.ఈ రోజు ప్రారంభించిన రూ.5,233 కోట్ల విలువైన ప్రాజెక్టులు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు నిదర్శనం గౌరవ కేంద్ర మంత్రి గడ్కరీ దూరదృష్టి, శ్రమ, వినూత్న ఆలోచనల ఫలితంగా, దేశంలో జాతీయ రహదారుల వ్యవస్థకు ఒక సరికొత్త రూపు సంతరించుకుంది 2014-15 నాటికి రోజుకు సగటున 12 కిలోమీటర్ల వేగంతో జాతీయ రహదారుల అభివృద్ధి సాగగా, ప్రస్తుతం అది రోజుకు 37 కిలోమీటర్లకు పెరిగింది గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో, కేంద్ర మంత్రిగా గడ్కరీ రాష్ట్రానికి అందించిన సహకారంతో 2014 నాటికి 4,190 కి.మీ. మేర ఉన్న జాతీయ రహదారుల నెట్‌వర్క్ ఈ రోజు 8,744 కి.మీ.లకు విస్తరించడం సాధ్యమైంది.ముఖ్యమంత్రి చంద్రబాబు రహదారుల అభివృద్ధిలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని శాశ్వతమైన రహదారులను నిర్మించాలని స్పష్టంగా నిర్దేశిస్తున్నారు.ఇటీవల డేనిష్ ఫైబర్ టెక్నాలజీ ఆధారంగా పైలట్ ప్రాజెక్ట్‌ను చేపట్టాము అలాగే తిరుపతిలో ప్లాస్టిక్ మిశ్రమంతో రహదారి నిర్మాణం ప్రారంభించబోతున్నాం స్టీల్ స్లాగ్ ఆధారంగా స్టీల్ సిటీ విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో రహదారి నిర్మాణం చేపట్టబోతున్నాం. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో, రాష్ట్రానికి జాతీయ రహదారుల అభివృద్ధిలో మరింత ప్రాధాన్యత ఇవ్వబడింది.నితిన్ గడ్కరీ దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల విస్తరణకు చూపుతున్న చొరవ గురించి ముఖ్యమంత్రి పదేపదే మెచ్చుకుంటూ ఉంటారు. ప్రస్తుతం రాష్ట్రంలో రూ. 76,856 కోట్లతో 3,483 కి.మీ. మేరకు 144 జాతీయ రహదారుల అభివృద్ధి పనులు,జరుగుతున్నాయి.2024-25లో రూ.11,682 కోట్లతో 546 కి.మీ. మేర 22 ప్రాజెక్టులు పూర్తయ్యాయి%ొా% 2025-26లో రూ.47,788 కోట్లతో 1,186 కి.మీ. మేర 46 ప్రాజెక్టులను (%వీశీ=ు౦ �д చీనూ×% ద్వారా) పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం ఈ సందర్భంగా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి అంశాలను కేంద్రమంత్రి గడ్కరీ దృష్టికి తీసుకొచ్చిన రాష్ట్ర ఆర్ %�д% బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి%ొా%ఇప్పటికే 5,173 కి.మీ. మేర 55 ప్రాధాన్యత గల రహదారులను జాతీయ రహదారులుగా మార్పు చేయాలనే ప్రతిపాదనలతో కూడిన జాబితాను రాష్ట్ర ప్రభుత్వం మోర్త్‌కు సమర్పించింది.. ఇవి పారిశ్రామిక కేంద్రాలు, ఆర్థిక మండలాలు, ఎస్‌ఈజెడ్‌లు మరియు పర్యాటక ప్రదేశాలను అనుసంధానించే ముఖ్యమైన రోడ్లు ఈ మార్పును పాలసీకి అనుగుణంగా దశలవారీగా ఆమోదించవలసిందిగా కోరారు %వీశీ=ు౦% కు రూ.12,000 కోట్లు విలువైన ప్రతిపాదనలు.. %చీనూ×% కి రూ. 35,000 కోట్ల విలువైన ప్రతిపాదనలు సమర్పించాం.. ఈ విషయానికి సంబంధించి, మీ పూర్తి సహకారం కోరుతూ, ఆయా ప్రాజెక్టులను ఆమోదించాలని కోరిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మా గౌరవ ముఖ్యమంత్రి భూసేకరణ, అటవీ అనుమతుల వంటి క్లియరెన్సులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, %చీ౦% ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయడం కోసం సంబంధిత శాఖలతో నిరంతరం సమీక్ష నిర్వహిస్తున్నాం దేశంలోనే మొదటిసారిగా, భూసేకరణ, ఫారెస్ట్, మైనింగ్ మరియు ఇతర సమస్యలను త్వరితంగా పరిష్కరించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏపీలో ఏర్పాటు చేశాం..

# రాష్ట్రం సంక్షోభంలో ఉన్నా రైతన్నల సంక్షేమానికి పెద్దపీట

### రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు

### డొంకాడ రైతు సభలో అన్నదాత సుఖీభవ పథకం చెక్కును రైతులకు అందజేసిన కూటమి నేతలు

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట : రాష్ట్రం సంక్షోభంలో ఉన్నా ఎన్డీఏ కోటమీ ప్రభుత్వం రైతన్నల సంక్షేమానికి
పెద్దపీట వేస్తోందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు తెలిపారు.
టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అధ్యక్షతన మండలంలోని డొంకాడ గ్రామంలో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ పథకం చెక్కు పంపిణీ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూరాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక పక్క సంక్షేమం మరోపక్క అభివృద్ధి మీరు రామంగా కొనసాగిస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకే సాధ్యమన్నారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ
సూపర్ సిక్స్ పథకాలు కూడా ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి 3 వేల నుంచి 4 వేల రూపాయలకు పెన్షన్ల పెంపు సహా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల సరఫరా ప్రక్రియ



దిగ్విజయంగా సాగుతుందన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది ఉంటే అంత మంది పిల్లలకు కూడా అమలు చేస్తున్న ఘనత కూటమీ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. అలాగే ఇచ్చిన మాటకు కట్టుబడి మత్స్యకారుల వేట నిషేధ సమయంలో 20 వేల రూపాయిలు అందజేసిన ఘనత కూడా సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఒక్క కూటమి ప్రభుత్వానికే సాధ్యమని
రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు నొక్కి వక్కాణించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్, అనకాపల్లి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పాకలపాటి రవిరాజు, పాయకరావుపేట, నక్కపల్లి,ఎస్. రాయవరం, కోటవురట్ల మండలాల



టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,గింజాల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, పెట్ల లింగం నాయుడు, పిఎల్ పురం మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ, నక్కపల్లి,వేంపాడు, గొడిచర్ల పిఎసిఎస్ ల చైర్పర్సన్ లు కొప్పిశెట్టి బుజ్జి,వెలగా శ్రీనివాసరావు,దార్ల కృష్ణ,టిడిపి సీనియర్ నాయకులు గోసల చిన్న తాతారావు,నానేపల్లి రాఘవులు, పాయకరావుపేటపట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాలు బాబు, మజ్జూరి నారాయణరావు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల కూటమి పార్టీ నాయకులు, మండల ప్రత్యేక అధికారిని జి. విజయ,ఎంపీడీవోడి.సీతారామరాజు, నాలుగు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీవారి గ్రామోత్సవం

వడమాలపేట ... టిటిడి అనుబంధ ఆలయమైన అప్పలాయ గుంట కొలువై ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం లో శనివారం సాయంత్రం గ్రామోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి అభిషేకకార్యక్రమాలునిర్వహించారు. సాయంత్రం స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి వాహన మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం పద్మావతి అండాల సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ నాలుగు మూడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. స్వామివారికి భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజలను సమర్పించారు. ఈ వాహన సేవలో ఆలయ సీనియర్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రాజు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలూరు నూకాలమ్మ ఆలయానికి విరాళం

ఆలమూరు, : ఉభయగోదావరి జిల్లాల ఆరాధ్య దైవమైన ఆలమూరు మండలం చింతలూరు నూకాలమ్మ ఆలయంలో జరుగుతున్న తూర్పు, పడమర గాలి గోపురాల నిర్మాణం తదితర అభివృద్ధి పనుల నిమిత్తం గ్రామానికి చెందిన ఈదర వెంకట్రావు(సన్ ఆఫ్ సత్యం), అనంతలక్ష్మి దంపతులు శనివారం రూ.50,116లు విరాళంగా దేవస్థానం ఈవో వుండవల్లి వీర్రాజుచౌదరి, గ్రామపెద్దలకు



అందించారు. కార్యక్రమంలో గన్ని వెంకట్రావు, వైట్ల శేషుబాబు, దొమ్మేటి రామకృష్ణ, బుంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు. దాతలను పలువురు అభినందించారు.

# రాష్ట్రంలో అన్నదాతలకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

### టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్

### డొంకాడలో అన్నదాత సుఖీభవ పథకం చెక్కు పంపిణీ సభలో ఎన్డిఏ కూటమి నేతలు

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట :
రాష్ట్రంలో అన్నదాతలకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టిడిపి పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. మండలంలోని డొంకాడలో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం ల చెక్కు పంపిణీ సదస్సులో ఆయన అధ్యక్షోపన్యాసం చేశారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో రైతన్నలకు ప్రకటించిన ఏడాదికి 20 వేల రూపాయలను మూడు విడుతలగా ఇస్తామన్న సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నారు ఉన్నారు. ఇందులో భాగంగానే తొలి విడతగా అన్నదాత సుఖీభవ పథకం నిధులు
రైతన్నలకు 7 వేల రూపాయలను జమ చేసిన ఘనత అధికార ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ సదవకాశాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ పాలకులు వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్, అనకాపల్లి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పాకలపాటి రవిరాజు, పాయకరావుపేట, నక్కపల్లి,ఎస్. రాయవరం, కోటవురట్ల మండలాల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,గింజాల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, పెట్ల లింగం నాయుడు, పిఎల్ పురం మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ,
నక్కపల్లి,వేంపాడు, గొడిచర్ల పిఎసిఎస్ ల చైర్పర్సన్ లు కొప్పిశెట్టి బుజ్జి,వెలగా శ్రీనివాసరావు,దార్ల కృష్ణ,టిడిపి



సీనియర్ నాయకులు గోసల చిన్న తాతారావు,నానేపల్లి రాఘవులు,
పాయకరావుపేట పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాలు బాబు, మజ్జూరి నారాయణరావు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల కూటమి పార్టీ నాయకులు, మండల ప్రత్యేక అధికారిని జి. విజయ,
ఎంపీడీవోడి.సీతారామరాజు, నాలుగు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరద ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం.

కడియం, ఏటా సుమారు 30 మంది విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాలుగా వేలాది రూపాయలు ఆర్థిక సహాయం, మరిము ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న వరద ఫౌండేషన్ వ్యవస్థాపకులు సబ్ కలెక్టర్ వరద సుబ్బారావును, వారి తల్లిదండ్రులు దుర్గారావు,లక్ష్మి సేవలు ప్రశంసనీయమని జిల్లా విద్యాశాఖాధికారి కె. వాసుదేవరావు, జిల్లా రెవెన్యూ అధికారి యం. సీతారామమూర్తి అన్నారు. 2024- 25 విద్యా సంవత్సరంలో కడియం ఉన్నత



పాఠశాలలో పదవ తరగతి చదివి 500 మార్కులు పైబడిన 28 మంది విద్యార్థినీ విద్యార్థులకు , ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన నలుగురు విద్యార్థినీలకు, గత సంవత్సరం 6 నుండి 9 తరగతులలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున, ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి 2000, 1500, ప్రశంసా పత్రం, మెడల్స్ అందించారు. ఇదే పాఠశాలలో చదువుకొని సబ్ కలెక్టర్ స్థాయికి వెళ్ళిన వరదా సుబ్బారావు విద్యార్థులను ఇలా ప్రోత్సహించడం చాలా సంతోషదాయకమని "సొంత లాభం కొంతమానుకో పొరుగువానికి తోడ్పడవో" అన్న గురజాడను ఆదర్శంగా తీసుకుని చేస్తున్న సేవలు కొనియాడదగినవన్నారు వాసుదేవరావు. కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని, పేదరికం చదువులకు ఆటంకం కాదని డిఆర్ఓ సీతారామమూర్తి పేర్కొన్నారు. సభాధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. సత్యనారాయణ, మండల అభివృద్ధి అధికారి రమేష్, మండల తహసీల్దార్ సునీల్, ఎంఈఓ నాగేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొల్లపల్లి సత్యనారాయణ ఆలపించిన పద్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. లావేటి రాధాకృష్ణ, విద్యార్థి లావణ్య వరదా ఫౌండేషన్ సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్నదాత సుఖీభవ పథకం నిధులను రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలి

### రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు

### డొంకాడ రైతు సభలో నియోజకవర్గానికి

### రూ. 26.19 కోట్ల అన్నదాత సుఖీభవ పథకం చెక్కును రైతులకు అందజేసిన కూటమి నేతలు

అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట
రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విడుదల చేసిన అన్నదాత సుఖీభవ పథకం నిధులను రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు తెలిపారు.
టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అధ్యక్షతన మండలంలోని డొంకాడ గ్రామంలో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ, ప్రధానమంత్రి సమ్మాన్ యోజన పథకం చెక్కును ఆయన కూటమి పార్టీల నేతలతో కలిసి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా
రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ
రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేసిన ఘనత ఘనత సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతన్నలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఏడాదికి మూడు విడతలుగా ఇస్తానన్న 20 వేల రూపాయలలో నేడు మొదటి విడత నిధులు విడుదల చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మిగతా రెండు విడుదల అన్నదాత సుఖీభవ నిధులను ఈ ఏడాది అక్టోబర్, జనవరి మాసాలలో రైతన్నలకు అందజేస్తారని
రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్, అనకాపల్లి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పాకలపాటి రవిరాజు, పాయకరావుపేట, నక్కపల్లి,ఎస్. రాయవరం, కోటవురట్ల మండలాల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,గింజాల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, పెట్ల లింగం నాయుడు, పిఎల్ పురం మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ,
నక్కపల్లి,వేంపాడు, గొడిచర్ల పిఎసిఎస్ ల చైర్పర్సన్ లు కొప్పిశెట్టి బుజ్జి,వెలగా శ్రీనివాసరావు,దార్ల కృష్ణ,టిడిపి సీనియర్ నాయకులు గోసల చిన్న తాతారావు,నానేపల్లి రాఘవులు,
పాయకరావుపేటజి
పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాలు బాబు, మజ్జూరి నారాయణరావు, నియోజకవర్గంలోని



నాలుగు మండలాల కూటమి పార్టీ నాయకులు, మండల ప్రత్యేక అధికారిని జి. విజయ,
ఎంపీడీవో
డి.సీతారామరాజు, నాలుగు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఆధార్ కార్డు యొక్క ఆవశ్యకతను వివరించిన యస్ సి. అండ్ యస్టి విజిలెన్స్ మానిటరి కమిటీ సభ్యులు..

## ఐ. సాయి ప్రసాద్



కావలి,
కావలి.....ముసునూరు చెరువు కట్ట దగ్గర నివసిస్తున్న పేద గిరిజన లకుఆధార్ కార్డ్ యొక్క ప్రాముఖ్యతనువివరించారు..శాశ్విత చిరునామా, బ్యాంకు అకౌంట్ఓపనింగ్,అత్యవసర వైద్యం పొందే విషయంలో, చిరునామా ధ్రువీకరణ చాలా అవసరం. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టి వారు ప్రవేశ పట్టే అన్ని పథకాలకుచిరునామాతో కూడిన ఆధార్ కార్డ్ తప్పనిసరిగా వుండాలని అందువల్ల ప్రతిఒక్కరు ఆధార్ ను పొంది ప్రభుత్వం వారు అందించే అన్ని సంక్షేమపథకాలు తీసుకొని తమపిల్లలను బాగా చదివించు కొని ప్రయోజకులుగా తయారు చేయాలి అని ఐ.సాయి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం లోసి. హెచ్. అశోక్, స్థానిక గిరిజనలు పాల్గొన్నారు.

# బి.ఓ.ఎస్ ఛైర్మన్ల నియామకంలో “ప్రతిభకు” పట్టం కట్టిన ఏ.కే.యూ ఉన్నతాధికారులు..

### ౧- ఎడ్యుకేషన్ విభాగం బి.ఓ.ఎస్ ఛైర్మన్ గా ప్రొఫెసర్ స్వరూప రాణి....

ఒంగోలు,
గత ప్రభుత్వ హయాంలో విద్యా సంస్థలలో కుహనా రాజకీయాలు రాజ్యమేలడంతో అనేక విశ్వ విద్యాలయాల్లో పరిపాలనా పరమైన నియామకాల్లో అప్పటి అధికారులు ప్రతిభను పక్కకు నెట్టి రాజకీయ సిఫార్సులను, వ్యక్తిగత విషయాలను పరిగణలోకి తీసుకొని తమ ఇష్టారాజ్యంగా, తమకు ఇష్టం వచ్చిన వారికి మాత్రమే పదవులను కట్టబెట్టడం జరిగింది. ఈ కారణం చేత అనేక మంది ఉన్నత విద్యావంతులకు ప్రతిభా పాతవాలు ఉన్నప్పటికీ రాజకీయ క్రీడల వల్ల అప్పట్లో పలు విశ్వ విద్యాలయాలలో సముచితమైన స్థానాలను పొందలేక పోయారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత యువనేత నారా లోకేష్ బాబు ఏరికోరి విద్యాశాఖను తీసుకొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీ లలో సుపరిపాలన అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో పలు విశ్వ విద్యాలయాల ఉప కులపతులను, రిజిస్ట్రార్ లను తొలగించి, వారి స్థానంలో నూతన వ్యక్తులను కూడా నియమించారు. మరికొన్ని యూనివర్సిటీలకు త్వరలోనే వైస్ ఛాన్సలర్ లను నియమించెందుకు కాసరత్తులుబి.ఓ.ఎస్ చేస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం ఉమ్మడి ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు ఇటీవల కాలంలో జరుగుతున్న పాలనా పరమైన నియామకాలలో అక్కడి అధికారులు ప్రతిభకే పట్టం కట్టి ఉన్నంతలోనే ఉన్నత విద్యావంతులకు అవకాశలను కల్పిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇందులో భాగంగా ఇటీవల ఏ.కే.యూ అధికారులు పలు అడ్మిన్ స్థానాలలో నూతన వ్యక్తులకు అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా విద్యా సంస్థల్లో రాజకీయాలకు ఆస్కారం లేదనే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులను వెలువరించిన పలు చోట్ల మేధావులకు ఆయా విశ్వ విద్యాలయాల ఉప కులపతులు ఆయోచితంగానే సముచిత స్థానం కల్పించినట్లు సమాచారం అందింది. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణం లోనూ, అనుబంధ కళాశాలల్లో ఉన్న సుమారు 20 పీజీ కోర్సులకు ఇటీవల బి.ఓ.ఎస్ ఛైర్మన్లను నియమించిన అధికారులు అందులో రాజకీయాలకు తావు లేకుండా ప్రతిభకు పట్టం కట్టినట్లు తెలుస్తోంది. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు సుమారు 230 కళాశాలలు ఉండగా వీటిలో విద్యార్థినీ విద్యార్థులు పరంగా, కళాశాలల పరంగా చూసినట్లయితే బి. ఎడ్ – ఎం. ఎడ్ కోర్సులకు అధిక ప్రాధాన్యత ఉంది. ఈ ప్రాధాన్యత కలిగిన ఎడ్యుకేషన్ విభాగం చైర్ పర్సన్ గా జోన్ – 3 నందు అత్యంత అనుభవం కలిగిన సీనియర్ ప్రొఫెసర్, ప్రస్తుతం గుంటూరు లోని సెయింట్ జోసెఫ్ మహిళా బి. ఎడ్ – ఎం. ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తెనాలి స్వరూప రాణిని నియమించిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ అధికారులు నేరుగా ప్రతిభకు పట్టం కట్టారు అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ప్రొఫెసర్ స్వరూప రాణి గతంలో 15 సంవత్సరాల కాలం పాటు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఏడ్యుకేషన్ విభాగంలో బి. ఓ. ఎస్ ఛైర్ పర్సన్ గాను, మెంబర్ గాను, డీన్ గాను వివిధ హోదాలలో పని చేసి పేరు ప్రఖ్యాతులు సొంతం చేసుకున్నారు. ఆమె పర్యవేక్షణలో 30 మందికి పైగా పరిశోధక విద్యార్థులు పి హెచ్. డి పట్టాలను పొందడం జరిగింది. ఆమె కెరీర్ ప్రారంభం అయిన నాటి నుంచి నేటికీ కూడా ఆమె వ్యాసాలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ నందు ప్రచురితం అవుతున్నాయి. ఎన్.సి.టీ.ఈ విజియింగ్ టీము సభ్యురాలి గా అనేక రాష్ట్రల లోని బి. ఎడ్, ఎం.ఎడ్ కళాశాలలను తనిఖీ చేశారు. అంతే కాకుండా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కృష్ణా యూనివర్సిటీ, ఆదికవి నన్నయ యూనివర్సిటీ, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ లలో ప్రతి సంవత్సరం జరుగుతున్న బి. ఎడ్, ఎం. ఎడ్ కళాశాలల వార్షిక తనిఖీలకు యూనివర్సిటీ ప్రతినిధిగా వెళ్లి ఎఫ్.ఎఫ్.సి కమిటీలలో పాల్గొంటున్నారు.విద్యా విభాగం తరుపున



యూనివర్సిటీల స్థాయిలో విషయ పరిజ్ఞానం, సహాయ సహకారాలు అందించే సున్నితమైన వ్యక్తిత్వం కలిగిన ప్రొఫెసర్ తెనాలి స్వరూప రాణిని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎడ్యూకేషన్ విభాగానికి బి.ఓ.ఎస్ ఛైర్ పర్సన్ గా నియమించడం పట్ల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యా విభాగం బి.ఓ.ఎస్ చైర్ పర్సన్ డాక్టర్ జీ. శివ లక్ష్మీ, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడు ఎన్. ఈశ్వర్ రెడ్డి, బి. ఎడ్ కళాశాలల అసోసియేషన్ నాయకులు కే. గుండాల్ రెడ్డి, వై. వెంకటేశ్వర రావు, షేక్ ఇస్మాయిల్, ఉన్నం చంద్రా రావు, దివి రమేష్, గఫార్ ఖాన్, మార్పు గ్రేగోరి, కదిరి బాబూ రంగారావులతో పాటు బి. ఎడ్ కళాశాలల ప్రధానాచార్యులు డాక్టర్ ఎల్. వి. రెడ్డి, డాక్టర్ ఎల్. మురళీ కృష్ణ, డాక్టర్ పసుపులేటి. పాపారావు, చెన్న కేశవులు తదితరులు హృదయ పూర్వక అభినందనలు తెలియ జేయడమే కాకుండా ప్రొఫెసర్ స్వరూప రాణిని ఈ స్థానంలో నియమించిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తదితరులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేయడం జరిగింది.



## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.



గుడ్లూరు,
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశానుసారం మండల కేంద్రమైన గుడ్లూరు ఎస్ సి కాలనీ, అంబేద్కర్ బొమ్మ సెంటర్లో శనివావారం డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు ,పువ్వాడి వేణు, రావూరి వేణు,దామా వెంకటేశ్వర్లు,మేకపోతుల రాఘవులు,గుర్రం ఆదినారాయణ, పోకూరి రమేష్ , సాధినేనివెంకటేశ్వర్లు , మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ , గుడ్లూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## ఆగస్టు 4 జర్నలిస్టుల డిమాండ్స్ డే విజయవంతం చేయండి.

గుంటూరు, తి: వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆగస్టు 4వ తేదీన రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. సుదీర్ఘకారంగా పెండింగ్ లో వద్ద జర్నలిస్టుల ఇంటి స్థలాల కేటాయింపు,పెన్షన్ చెల్లింపు, అక్రిడిటేషన్ల జారీకి వీలుగా కొత్త జీవో తీసుకురావడం, మీడియాలోని ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల అవార్డులను ప్రధానం చేయడం,రాష్ట్ర కేంద్రంలో వృద్ధ జర్నలిస్టుల కోసం ఓల్డ్ ఏజ్ హోం నిర్మాణం తదితర అంశాలపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కోరుతోంది. ఫెడరేషన్ జిల్లా శాఖలో అన్ని జిల్లా కేంద్రాలలో జిల్లా కలెక్టర్లకు ఆయా సమస్యలపై వినతి పత్రాలను అందించాలి.జిల్లాల్లో పర్యటనలో ఉన్న మంత్రులకు తప్పనిసరిగా వినతిపత్రం అందించాలి.అన్ని జిల్లాశాఖలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.అధ్యక్షులు వెంకట్రావు,
ప్రధాన కార్యదర్శి.ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన లారీ

గుడ్లూరు,
మండల కేంద్రమైనగుడ్లూరులో అడవిరాజుపాలెం పోయే రహదారిలో వడియరాజులపాలెం రాములవారి గుడి కూడలిలో(సచివాలయం-2 సమీపంలో) విద్యుత్ స్తంభాన్ని లారీ ఢీకొట్టడం వలన విద్యుత్ స్తంభం సగానికి విరిగి పక్కకు వంగడం వలన, కరంటుతీగలు కొంచెం క్రిందకు వాలి ఉన్నాయి. దానికి సంబంధించి కొంత ఏరియాలో కరెంటును విద్యుత్ సిబ్బంది పునరుద్ధరించారు. మరికొంత ఏరియాలో కరెంటు ఇవ్వడానికి సిబ్బంది పనిలో ఉన్నారు. విరిగిన స్తంభం ఉన్న ఏరియాలో డబుల్ లైన్ పోతుండటం, రాత్రి సమయంలో స్తంభం మార్చేందుకు వీలు అవకాశాలు దాదాపు లేనందున, కష్ట సాధ్యం కాబట్టి, విరిగిన స్తంభం ఆదివారం ఉదయం మార్చే అవకాశాలు ఉన్నాయి.కావున అటువైపు చిన్నవాహనాలు(కార్లు, ట్రాక్టర్ల వంటివి) వెళ్తున్నప్పటికీ...




పెద్ద వాహనాలు (లారీలు, బస్సులు వంటివి) అటుగా పోయే అవకాశం లేదు.కరెంటు స్తంభం మార్చే వరకు బస్సులు, లారీల వంటి పెద్ద వాహనాలు అటువైపు వెళ్లవద్దు అని విద్యుత్ ఏఈ మధుబాబు తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం డీ కొని ఒకరు మృతి



గుడ్లూరు
గుడ్లూరు మండలం చేవూరు క్రాస్ రోడ్డు వద్ద హైవేలో రోడ్డు దాటుచుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడం వలన ఓ వ్యక్తి మరణించాడు. ఈ మరణించిన వ్యక్తి యొక్క ఆచూకీ తెలియడం లేదు. ఎవరికైనా ఇతను ఆచూకీ తెలిసినచో నెల్లూరు జిల్లా గుడ్లూరు పోలీస్ స్టేషన్ కు తెలియపరచగలరు
%ూఱ - 9121102206

## చదువులతల్లి “హర్షిత”కు పలువురు ప్రశంసలు.



కావలి,
పిన్న వయసులో నే(18ఇయర్స్) చదువుల తల్లి బొమ్మిశెట్టి హర్షిత లండన్ లో జార్జిస్ యూనివర్సిటీలో %దీూఎ% అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్ కోర్స్ లో తే10-09-2025 ది నఉన్నత చదువులు చదుకోవడానికి సీటు సంపాదించింది.హర్షిత నెల్లూరులో రెయిన్బో స్కూల్ నందు చదువుకొని ,ఉపాధ్యాయలు చెప్పిన పాఠ్య0శాలును శ్రద్ధగా విని,తల్లిదండ్రులు విజయ రంగనాథ్-శిల్పా ప్రోత్సాహకంతో ముఖ్యంగా జేజి నాయన శివరాం ప్రసాద్- సూర్య కుమారి ఆశీస్సులతో విదేశాలలోచదువుకోవడానికి లండన్ లో జార్జిస్ యూనివర్సిటీలో సీటు సంపాదించడం చాలా గర్వ%శీ%గా ఉందని ,హర్షిత తల్లిదండ్రులు, బంధుమిత్రులు,ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

## అనాధ యువతికు అంతిక్రియలు నిర్వహించిన అభయం నిర్వహుకులు



కావలి,
శనివారం రోజున కావలి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వారు అభయం స్వచ్ఛంద సంస్థ నిర్వహుకులు కు ఇచ్చిన సమాచారం మేరకు కావలి రైల్వే స్టేషన్ దగ్గర జరిగిన ఒక యాక్సిడెంట్ లో ఒక అనాధ యువతి చనిపోవడం జరిగింది. పోలీసు వారి సహకారంతో అభయం సేవకులు ఆ యువతీకి సాంప్రదాయ బద్ధంగా అంతిమక్రియలు చేయడం జరిగింది. పట్టణంలో అభయం సంస్థ నిర్వహుకులు ఇలింద్ర వెంకటేశ్వర్లు,నూనె మోహన్, పోలీస్ సిబ్బంది,తదితరులు అభినందించారు.

## తల్లిపాలు బిడ్డకు సంజీవిని లాంటివి... సిడిపిఓ ఆషా బేగం



వెలిగండ్ల,
ఆగస్టు ఒకటవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వెలిగండ్లలోని అంగన్వాడి సెంటర్ నందు శనివారం ప్రాజెక్టు నూతన సిడిపిఓ ఆషా బేగం పాల్గొని మాట్లాడుతూ, తల్లిపాలు బిడ్డకు సంజీవిని లాంటివని బిడ్డ పుట్టిన వెంటనే అరగంటలోపు ముర్రు పాలు బిడ్డకు అందించాలని వాటిని బిడ్డకు అందించడం వలన సులభంగా జీర్ణమై మలబద్ధకం కడుపు నొప్పి లాంటివి ఇబ్బందులు తలెత్తవని అన్నారు. అలాగే బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లిపాలు వృద్ధి చెందుతాయని తద్వారా బిడ్డలు మంచి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తల్లిపాలలో యాంటీ బాడీ లు ఉన్నాయని ఇవి మీ బిడ్డను అనేక అనారోగ్యాల నుండి రక్షించడంలో సహాయపడతాయన్నారు. తదుపరి సూపర్వైజర్ కృపావరం మాట్లాడుతూ, బాలింతలకు, గర్భిణీలకు తల్లిపాలు బిడ్డకు అందించడం వలన వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయన్నారు.ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే బిడ్డలకు అందించాలని వాటి ద్వారా బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని పసికందు మెదడు చురుకుగా పనిచేయడంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ టీచర్లు నారాయణమ్మ, మేరీ ఉషశ్రీ,ఈశ్వరమ్మ, సామ్రాజ్యం, ఆఫీస్ అటెండర్ శాంతి, ఆయా జయమ్మ, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, పాల్గొన్నారు

## నలదలపూర్ గ్రామంలో పింఛన్లు పంపిణీ చేసిన టీడీపీ నాయుకులు



వలేటివారిపాలెం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మెరకు కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం వలేటివారిపాలెం మండలం నలదలపూర్ గ్రామం లో సచివాలయం సిబ్బంది తో కలిసి టీడీపీ నాయుకులు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పెన్షన్ తీసుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు ఎమ్మెల్యే శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో బత్తిన నరేష్, అత్తోట సురేష్,మన్నం సుబ్బారావు, అత్తోట రవి, మన్నం కృష్ణ పాల్గొన్నారు...

## సమాచార హక్కు మీద ప్రకాశం జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కందుకూరు, సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా కళాశాల విద్యాశాఖ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆ చట్టం మీద అవగాహన కల్పించడం కోసం వివిధ పోటీలు నిర్వహిస్తుంది. ప్రకాశం జిల్లా స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డిబేట్ మరియు వకృత్వ పోటీలు ఒంగోలులోని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం పత్తిపత్తి) కందుకూర్ కి చెందిన %×××% బీకాం విద్యార్థిని ఎస్.కె.సైదాబీ వ్యాసరచనలో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా కళాశాల విద్యార్థుల ఆర్.మహేష్ , కే . శివకుమార్, ఎస్ కె. సైదాబీలతో కూడిన క్విజ్ జట్టు జిల్లాస్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన సైదాబీ, ఆరో తారీఖున గుంటూరులో జోనల్ స్థాయిలో జరిగే పోటీల్లో ప్రకాశం జిల్లా తరపున పాల్గొంటుంది. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్, మరియు అధ్యాపక బృందం అభినందించారు.



# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత

## మాది ప్రజా ప్రభుత్వం చెప్పిందే చేస్తాం చేసేదే చెప్తాం

## నియోజకవర్గంలో 31,800 మంది రైతులకు 22.30 కోట్ల రూపాయల నిధులు విడుదల

## కందుకూరు నియోజకవర్గం రైతులకు ఎప్పుడు అండగా ఉంటా-సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో పథకం అమలు

## అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు,
రైతుల సంక్షేమ కూటమి ప్రభుత్వం యొక్క మొదటి ప్రాధాన్యత అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.కందుకూరు మండలం పలుకూరు గ్రామంలో శనివారం అన్నదాత సుఖీభవ మొదటి విడత నిధులు విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, రైతులు కళ్ళల్లో సంతోషమే తమ అజెండా అని, అన్నదాత బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగ చేసి ప్రతి రైతన్నను రారాజుగా చేయడమే లక్ష్యంగా రైతు బాంధవుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎమ్మెల్యే తెలిపారు..కందుకూరు నియోజకవర్గంలో 31,800 రైతులకు 22.30 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కోటిగా అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వాని కంటే రెండింతల సంక్షేమం అందిస్తున్నామని తెలిపారు. కందుకూరు నియోజకవర్గం లో రైతులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను ఒక రైతు బిడ్డగా అండగా ఉంటానని, ఇంత పెద్ద మొత్తంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు నిధులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు నియోజకవర్గం రైతుల తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని తెలిపారు.

ఎన్నికల హామీల అమలులో భాగంగా సూపర్ సిక్స్ లోని కీలకమైన రెండు హామీలలో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని, అదేవిధంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని స్త్రీ శక్తి పేరుతో అమలు చేస్తున్నామని తెలిపారు...

తొలి విడతగా రైతులు ఖాతాలో 7000 రూపాయల జమ చేస్తున్నామని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 5000 కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలను రైతులు ఖాతాలో వేస్తున్నామని తెలిపారు.. కౌలు రైతులకు కూడా విడుదల అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.ఏ రైతును అడిగిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం కింద 7000 రూపాయలు తమ అకౌంట్లో జమ అయ్యాయని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని, అదేవిధంగా గతంలో 12500 వేల రూపాయలు తాను ఇస్తానని చెప్పి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 6000 రూపాయలకు 7500 మాత్రమే కలిపి ఇవ్వడం జరిగిందని, కానీ ఈ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కేంద్ర ప్రభుత్వ సహాయం మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిపి 20,000 ఇస్తాము అని చెప్పిన విధంగానే ఈరోజు 7000 రూపాయలు ఇవ్వటం చాలా ఆనందంగా ఉందని ప్రతి రైతు చెప్తున్నాడని అన్నారు...

గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేసి రాష్ట్రానికి అప్పుల ఊబిలోకి నెట్టేసారని, వైసీపీ నేతలు మద్యం, ఇసుక వ్యాపారం చేసి కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని మూటగట్టుకున్నారని విమర్శించారు.గత వైసిపి ప్రభుత్వములో రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలను, రైతుల పండించిన వరి పంటకు గిట్టుబాటు ధరను కల్పించాలని రైతులు అమ్మిన వరి పంట డబ్బులను రైతుల ఖాతాలోకి జమ చేశామని తెలిపారు.ముందుగా అన్నదాత సుఖీభవ నిధులు విడుదల కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి







రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు శేషారెడ్డి, అబ్దుల్ రెహమాన్ కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బస్సారెడ్డి కృష్ణారెడ్డి, కందుకూరి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల మాల్యాద్రి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పలుకూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దులూరి కొండలరావు, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, బూర్సు



మాలకొండయ్య ఈదర సుధాకర్, బెల్లం వెంకటేశ్వర్లు స్వర్ణ శ్రీను ఈదర సింగయ్య చెంబేటి శీను తన్నీరు బాబురావు, చెంబే టి హరిబాబు యడ్లపల్లి వెంకట నరసింహం, కాట్రగడ్డ మధుసూదన్ రావు, మద్దినేని ప్రభాకర్, నలదల నరసింహం, కూనం సుబ్బారెడ్డి, కొల్లూరి వెంకటేశ్వర రెడ్డి నాదెళ్ల వెంకటరమణయ్య, షేక్ రఫీ, రెబ్బవరపు మాల్యాద్రి, కల్లూరి శైలజ మరియు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర పార్లమెంట్ అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు..

# గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాలలో నిరుద్యోగ సమస్య తీరుస్తా:







కార్వేటి నగరం : గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య తీరుస్తామని గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ అన్నారు. కార్వేటినగరం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసు నందు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సెక్స్ భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండ ర్లు, తల్లికి వందనం కింద చదివే పిల్లలందరికీ 15 వేల రూపాయలు నగదు జమ చేయడం, ఆగస్టు 15 నుంచి మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత చంద్రబాబుది అన్నారు,రైతుల అందరికీ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సంవత్సరానికి దపాల వారీగా 20,000 కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం 2000, రూపాయలు మొత్తం 7000 రూపాయలు రైతులకు వ్యక్తిగత ఖాతాలో జమ చేయడం జరిగింది.గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో 36,47 మంది రైతులకు 24 కోట్ల 32 లక్షల అరవై మూడు వేల రూపాయలు మన నియోజకవర్గానికి అందించడం జరిగింది రైతుల ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అని స్థానిక ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యతలు మరియు రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి మాదిరాజు జనార్ధన్ రాజు, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు , బిజెపి నాయకులు నడింపల్లి యువరాజు, రాజేంద్ర, నాయకులు రుద్రప్ప నాయుడు, లోకనాథరెడ్డి, కిషన్ చంద్, జయశంకర్ నాయక్

# గోవింద నామస్మరాలతో మారు మ్రోగిన గెవితిమ్మరాయ స్వామి

రామసముద్రం:–
మండలంలోని దిన్నిపల్లె గ్రామ సమీపంలోని మోరుకొండ లో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన గెవితిమ్మరాయస్వామి ఆలయంలో రెండవ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్, అనిల్ స్వామి అర్చకులు బృందం వారిచే ఉదయమే స్వామివారికి వేదమంత్రాలతో ఆలయ శుద్ధి చేసి స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి.స్వామి వారిని ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరణ చేసి భక్తుల దర్శనార్థం కల్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా క్యూపద్ధతిని గెవన్న ఆలయ చైర్మన్ రఘుపతి, ఫిల్మ్ డైరెక్టర్ శ్రీనివాసులు ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామపెద్దలు ప్రజలు సహకారంతో ప్రత్యేకంగా క్యూలైన్లుఏర్పాట్లు చేశారు. స్వామిని దర్శించుకున్న భక్తులకు ఎస్సై డి. రమేష్ బాబు పటిష్ట బందోబస్త్ నిర్వహించారు

# రాష్ట్ర కాలుష్య నివారణ బోర్డ్ సభ్యులుగా నాగేశ్వరరాజు:

కార్వేటినగరం : కార్వేటినగరం మండలం ఎం ఎం విలాసం పంచాయతీ గుట్ట కింద ఇండ్లు గ్రామానికి చెందిన జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరాజు ను రాష్ట్ర కాలుష్య నివారణ బోర్డు సభ్యులుగా నియమితులైనప్పుడు గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పదవి ఎంపికైన నాగేశ్వరరాజు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గెవితిమ్మరాయ స్వామి క్షేత్రం మొహద్వారం దగ్గర భక్తులకు అన్నదాన ప్రసాదం నిర్వహించిన వైసీపీ స్టేట్ జనరల్ సెక్రటరీ గెవన్న

రామసముద్రం:
రామసముద్రం మండలంలోని దిన్నిపల్లె సమీపంలో వెలిసిన అతిపురాతన గెవితిమ్మ రాయ స్వామి శ్రావణ మాసం రెండవ శనివారం సందర్భంగా వైసీపీ స్టేట్ బిసి జనరల్ సెక్రటరీ గెవన్న, గాటి శీనప్ప పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మోరు కొండలో వెలిసిన గెవితిమ్మరాయ స్వామి దేవస్థానము నందు శ్రావణ మాసం రెండవ శనివారం సందర్భంగా ఆలయానికి వందలాది మంది భక్తులు గెవితిమ్మరాయ స్వామిని దర్శించుకునేందుకు భక్తి, శ్రద్ధలతో పలు వాహనాలు, కాలినడకన ఉపవాస దీక్షలతో స్వామివారిని దర్శనం కోసం వస్తుంటారని భక్తులు కోసం ఆలయ మహాద్వారం దగ్గర బిసి నాయకులు గెవన్న, గాటి శీనప్ప సొంత నిధులతో శనివారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ స్టేట్ జనరల్ సెక్రటరీ గెవన్న, వైస్ ఎంపిపి రమణా రెడ్డి, నియోజకవర్గ వైసీపీ బిసి నాయకులు దొడ్డిపల్లె ఆనంద, గాటి శీనప్ప, దర్శన్ గౌడ్ మండల వైసీపీ బిసి అధ్యక్షులు రెడ్డివీరేగౌడ్,సుధాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ దొరబాబు, విజయ్, రమణ దండోళ్లూరు రాము తదితరులు పాల్గొన్నారు.



# స్కిట్ కళాశాలను ప్రారంభించడం సంతోషకరం

## ఎమ్మెల్యేకు కోటేశ్వర్ బాబు సన్మానం,



శ్రీకాళహస్తి ఆగస్టు 02 ( ): స్కిట్ కళాశాల పునఃప్రారంభం కావడం సంతోషకరమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ యలంపాటి కోటేశ్వరబాబు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డిని ఊరందూరులో కలిసి ఘనంగా సత్కరించి వినాయక ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా బొజ్జల సుదీర్‌రెడ్డి బాధ్యతలు చేపటిన అనతికాలంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగం పుంజుకుంటున్నాయన్నారు. ఇక ఎమ్మెల్యే తండ్రి మాజీ మంత్రి కీర్తిశేషులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానస పుత్రిక అయిన స్కిట్ కళాశాలను అనంతపురం జేఎన్‌టీయూతో స్కిట్ కళాశాలను అనుసంధానించడం సంతోషకరమన్నారు. గత వైసీపీ పాలనలో మూతపడిన స్కిట్‌కళాశాలను సీఎంచంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి స్కిట్‌ను పునఃప్రారంభానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తన తండ్రి, మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానసపుత్రిక అయిన స్కిట్ కళాశాలకు తిరిగి పునర్జీవంపోశారన్నారు. రానున్న రోజుల్లో స్కిట్ కళాశాల మంచి ప్రఖ్యాతి కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్కిట్ కళాశాల పునః ప్రారంభం కావడంతో సాంకేతిక విద్యను అభ్యసించాలనుకుంటున్న నియోజకవర్గంలోని నిరుపేద విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం కూడా లేదన్నారు. ఈ కార్యక్రమంలోసీనియర్ పాత్రికేయులు వీసీ వెంకటయ్య, హరీష్, విశాలాంధ్ర తొట్టంబేడు విలేఖరి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.